నిడమనూరు మండల కేంద్రంలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుర్రంపోడ్‌లో గాంధీ చిత్ర పటానికి వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

త్రిపురారంలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి సాగర్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

'ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్'

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

మిర్యాలగూడ, జనవరి 30 : ఎన్నికల సమయంలో ప్రజలకు 420 హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ పిలుపు మేరకు పట్టణంలోని గాంధీ విగ్రహానికి హామీలు అమలు చేయాలని గురువారం కోటిరెడ్డి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, బీఆర్ఎస్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నల గడ్డ రంగారెడ్డి, ఎండి.మోసిన్‌అలీ, ఎండి.యూసుఫ్, మాజీ ఫ్లోర్ లీడర్ ఇలియాస్‌ఖాన్, ఆంగోతు హతీరాంనాయక్, పాలుట్ల బాబయ్య, చౌగాని భిక్షంగౌడ్, ప్రసాద్, రఘు మారెడ్డి, చిర్రమల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది 420 ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల

చండూరు : కాంగ్రెస్‌ది420 ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు పట్టణ కేంద్రంలో గాంధీ విగ్రహానికి రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్‌తో కలిసి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కొత్తపాటి సతీశ్, మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, రాధికా శ్రీనివాస్, మధుసూదన్‌రావు, అనిల్ రావు, పెద్దగొని వెంకన్న, కురుపాటి సుదర్శన్, తేలుకుంట్ల చంద్రశేఖర్, జానయ్య, గోపాల్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

డైవర్షన్ డ్రామాలతో రేవంత్‌రెడ్డి కాలం వెళ్లదీస్తుండు : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నకిరేకల్: కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజుల పాలనలో 420 మోసాలు చేసిందని, సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నకిరేకల్ పట్టణ కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, సోమ యాదగిరి, కౌన్సిలర్ పల్లె విజయ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, మాజీ ఎంపీటీసీలు రాచకొండ వెంకన్న, గణేశ్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే కంచర్ల

నీలగిరి/రామగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో 420 హమీలను నేరవేర్చలేక ప్రజలను మోసం చేస్తూ 420 ప్రభుత్వంగా మారిందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. రామగిరిలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్యగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ, మాజీ ఎంపీపీలు కరీంపాష, నాయకులు బొజ్జ వెంకన్న, సింగం రామ్మోహన్, వంగాల సహదేవ్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, దేవవెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

చిట్యాల : గాంధీ గుడిలో వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి

మునుగోడు : అదే విధంగా మాజీ ఎమ్మెల్యే, పల్లెరవికుమార్‌తో కలిసి మునుగోడులో కూడా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం, ప్రధానకార్యదర్శి పగిళ్ల సతీశ్, మదనబోయిన పరమేశ్, ఈద శరత్‌బాబు, పోలగోని సైదులు గౌడ్, ఏరుకొండ శ్రీనివాస్, పూల వెంకన్న, జంగలి సాంబయ్య పాల్గొన్నారు.

హాలియా : మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, పట్టణాధ్యక్షుడు వడ్డే సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీకి వినతిపత్రం ఇచ్చారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పెద్దవూర మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, రాయనబోయిన రామలింగయ్య, పాల్గొన్నారు.

గుర్రంపోడ్ : పార్టీ మండలాధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.

త్రిపురారం : బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, అనుముల శ్యాంసుందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న, డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు దస్తగిరి, పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్) : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిడిగం నాగయ్య, నాయకులు నాసర్‌రెడ్డి, పగడాల పెద్దిరాజు, మేకపోతుల కార్తీక్, కొత్తపల్లి శ్రీను, నాగెండ్ల వెంకట్‌రెడ్డి, వనమాలు, భాను రాథోడ్, మల్లిఖార్జున్, దుబ్బ కోటి, కోటిరెడ్డి, జటావత్ శ్రీను, రవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

నల్లగొండ : ఎంజీయూలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తిలో గల మహాత్మా గుడిలో గాంధీ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, పుల్లెంల ముత్తయ్య, కొత్త నర్సింహ, రవి చంద్ర, రామలింగయ్య, జాని పాల్గొన్నారు.

నల్లగొండ/ రామగిరి : బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఎంజీయూలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున, కార్యదర్శి కట్ట శ్రీనివాస్, మైనం యుగంధర్, అంబటి ప్రణీత్, సంపత్, అభిలాశ్ పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు ఇసుక అందుబాటులో ఉంచాలి : కలెక్టర్ త్రిపాఠి

నల్లగొండ, జనవరి 30 : ప్రాజెక్టులు, స్థానిక అభివృద్ధి పనులకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఆమె తన ఛాంబర్‌లో గురువారం ఇసుక కమిటీతో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. వంగమర్తి ఇసుక రీచ్‌లో ఇసుకు తవ్వకాన్ని మరో ఆరు నెలలు పొడగిస్తున్నట్లు తెలిపారు. ఆ ఇసుకు రీచ్ నుంచి 3,66,613 క్యూబిక్ మీటర్ల ఇసుకను తీసి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులైన ఉదయం సముద్రం, ఎస్ఎల్‌బీసీ, మున్సిపల్ వీటీపీఎస్ పనులకు వినియోగించాలన్నారు. అంతేకాకుండా మూసీ ఎగువన కొత్తగా గుర్తించిన ప్రాంతంలో 70,980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి కమిటీ అనుమతిస్తున్నందున ఇందుకు సంబంధించి మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక సమర్పించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మైనింగ్ అధికారి శామ్యూల్ జాకబ్ పాల్గొన్నారు. అదే విధంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అమరవీరులకు నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఏఓ మోతీలాల్ హాజరు కాగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, పక్కన ఎస్పీ శరత్ చంద్ర పవార్

అమల్లోకి ఎన్నికల కోడ్

నల్లగొండ రూరల్ : కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్ –ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూ ల్ ప్రకటించి నందున ఆయా నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నియామావళి అమల్లోకి వచ్చిందని కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. ఆమె తన ఛాంబర్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మట్లాడారు.

మహిళల సంరక్షణ భాధ్యత జిల్లా యంత్రాంగానిదే

చిన్న పిల్లలు, మహిళల సంరక్షణ భాధ్యత పూర్తిగా మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాటు జిల్లా యంత్రాంగంపై ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ఆమె జిల్లాలోని అంగాన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, మహిళా, శిశు సంరక్షణ, పాత అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులపై ఐసీడీఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఆర్టీసీ డ్రైవర్లు ప్రయాణికులకు భరోసా కల్పించాలి : ఎస్పీ

నల్లగొండ సిటీ, జనవరి 30 : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆర్టీసీ డ్రైవర్లు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా నిబద్ధతతో బస్సులు నడిపి ప్రయాణికులకు భరోసా కల్పించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో గురువారం ఆయన హాజరై మాట్లాడారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణి, ఆర్టీసీ డీఎంఓ మాధవి, శివశంకర, డీఎం శ్రీనాథ్ ఉన్నారు.

ఉత్తమ డ్రైవర్లకు మెమెంటో అందిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డి

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

నీలగిరి : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ శరత్ చంద్రపవార్ అన్నారు. రోడ్డు ప్రమాదాల మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఎన్జీ కళాశాల నుంచి పట్టణంలోని పలు వీధుల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారరు. కార్యక్రమంలో కొలను శివరాంరెడ్డి, సీఐలు రాజశేఖర్‌రెడ్డి, రాఘవరావు, రాజు ఎస్ఐ సైదాబాబు, నాగరాజు ఉన్నారు.

గాంధీ జీవితం యువతకు ఆదర్శం : గుత్తా

చిట్యాల, జనవరి 30 : మహాత్మా గాంధీ జీవితం యువతకు ఆదర్శమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో గల గాంధీ గుడిలో గురువారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గుడి ట్రస్టు చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఆర్య వైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ గుడిలో పూజలు చేస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మిర్యాలగూడ : మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది : ఎస్‌బీ డీఎస్పీ రమేశ్

నీలగిరి : దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధుల త్యాగం వెలకట్టలేనిదని ఎస్‌బీ డీఎస్పీ రమేశ్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఎంజీయూలో..

రామగిరి : నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఆర్ట్స్‌బ్లాక్ సెమిస్టర్ ఎదుట గల గాంధీ విగ్రహానికి వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ నివాళులర్పించారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ)/దేవరకొండ రూరల్, జనవరి 30 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని కొండభీమనపల్లి గ్రామంలో దొంతినేని సంపతమ్మ కల్యాణ మండపంలో నాగవరం ప్రభాకర్‌రావు జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు టీవీఎన్.రెడ్డి, చింతపల్లి సుభాశ్, నాగవరం మహేశ్‌రావు, నీలా రవికుమార్, జెల్ల రేణుగౌడ్, సత్యనారాయణ, లకుమారపు మల్లయ్య, నీలా బుచ్చయ్య, బొడ్డుపల్లి కృష్ణయ్య, పొట్ట మధు, వెంకి, అంతయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

కుల బహిష్కరణ చేశాడని మాజీ సర్పంచ్ హత్య

- రూ.11లక్షల సుపారి డీల్.. అడ్వాన్స్‌గా రూ.4.75 లక్షలు చెల్లింపు
- 12 మంది నిందితుల్లో ఏడుగురు అరెస్టు.. ఐదుగురు పరారీ
- హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై కేసు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి, జనవరి 30 : శాలిగౌరారం మండలం ఉప్పలంచ మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య తమను కులం నుంచి బహిష్కరించి కులంలో జరిగే కార్యక్రమాలకు పిలవడం లేదనే కక్షతోనే పథకం ప్రకారం హత్య చేశారని, 12 మంది హత్యలో పాల్గొనగా ఏడుగురిని అరెస్టు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హత్య వివరాలు వెల్లడించారు. ఉప్పలంచ గ్రామంలో ఎస్సీ మాదిగ కుల దైవం పాపమ్మ దేవతకు వారి పూర్వీకులు కొంత భూమిని వదిలి పెట్టారు. అప్పటి నుంచి అది కులస్తుల పొత్తులో ఉంటూ 12 మందికి భాగం ఉంది. కాలక్రమేణ పాపమ్మ ఆలయ భూమిని గ్రామానికి చెందిన రుద్రారపు యాదగిరి, రుద్రారపు మల్లయ్య అక్రమించి బాత్‌రూమ్‌లు కట్టారు. వీరే కాకుండా రుద్రారపు యాదగిరి అలియాస్ చిన్నయాదగిరి, రుద్రారపు నర్సింహ ఒక గుంట, బండారు యాదయ్య అలియాస్ టీచర్ యాదయ్య కూడా కొంత భూమిని ఆక్రమించుకున్నాడు. ఈ విషయంలో గ్రామ కులస్తుల మధ్య పంచాయతీ పెట్టగా గ్రామానికి చెందిన రుద్రారపు కుమార్ భూమి ఆక్రమించుకున్న వారికి సపోర్టుగా మాట్లాడేవాడు. కానీ బండారు మల్లయ్య సర్పంచ్‌గా ఉండడంతో ఆయన మాటే చెల్లి దేవాలయ భూమిని తిరిగి స్వాధీన పర్చుకొని చుట్టూ ఫెన్సింగ్ వేయడంతో పాటు భూమి ఆక్రమించిన అందరినీ కులం నుంచి బహిష్కరణ చేసి, ఏ కార్యక్రమాలకు రానివ్వకుండా దూరం పెట్టాడు. అంతేకాకుండా 2019 ఎన్నికల్లో రుద్రారపు మల్లయ్య.. బండారు మల్లయ్యపై పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయాడు. ఇదంతా మనుస్సులో పెట్టుకున్న వీళ్లు.. సర్పంచ్ మల్లయ్యను ఏలాగైనా అంతం చేయాలని పథకం వేశారు. పంచాయతీలో భూమి కోల్పోయిన వారందరూ ఒక టీమ్‌గా ఏర్పడి హైదరాబాద్‌కు చెందిన ఒక సుపారి గ్యాంగ్‌తో చేతులు కలిపారు. ప్రధాన నిందితుడు రుద్రారపు యాదగిరి తనకు పరిచయం ఉన్న సూర్యాపేట జిల్లా నాగారం మండలం మంచిరెడ్డిపల్లికి చెందిన తాడోజు శ్రీకాంతరాజు(ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నాడు)ను ఆశ్రయించారు. శ్రీకాంతరాజు హైదరాబాద్‌కు చెందిన సురారపు యాదగిరి, కొంపల్లి చంద్రమౌళి, కొంపెల్లి శ్రీనివాస్, సురారపు నర్సింహతో మాట్లాడి మల్లయ్యను చంపేందుకు రూ.11 లక్షలకు డీల్ మాట్లాడుకున్నారు. అందులో రూ.4.75 లక్షలను అడ్వాన్స్‌గా చెల్లించారు. వీరంతా కలిసి పథకం ప్రకారం జనవరి మొదటి వారంలో సర్పంచ్ మల్లయ్యను చంపేందుకు ప్రయత్నించగా పరిస్థితి అనుకూలించక వెనుదిరిగారు. మళ్లీ ఈనెల 21న బండారు మల్లయ్య వ్యవసాయ బావి నుంచి ఇంటికి వచ్చే క్రమంలో దారికాచి కర్రలతో విచక్షణా రహితంగా తలపై కొట్టి హతమార్చారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం 12 మంది పాలు పంచుకోగా అందులో ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి ఒక కారు, మూడు బైక్‌లు, ఎనిమిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. రుద్రారపు చిన్న యాదగిరి, బండారు యాదయ్య, కొంపెల్లి చంద్రమౌళి, సురారపు నర్సింహ, మందుల శ్రీనివాస్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరిని కూడా త్వరలో పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తామని చెప్పారు. సమావేశంలో శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, ఎస్ఐ సైదులు ఉన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌పై కేసు నమోదు

మాజీ సర్పంచ్ బండారు మల్లయ్యను ఆదే గ్రామానికి చెందిన వ్యక్తులు హత్య చేసేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు హైదరాబాద్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న మందుల శ్రీనివాస్‌కు తెలిసి కూడా జిల్లా పోలీసులకు సమాచారం ఇవ్వనందుకు అతడిపై కేసు నమోదు చేశారు. శ్రీనివాస్ సొంత గ్రామం ఉప్పలంచ కావడం, అదే కులానికి చెందిన వ్యక్తి కావడంతో బండారు మల్లయ్యతో గతంలో పలుమార్లు పంచాయితీలు జరిగాయి. దీంతో శ్రీనివాస్ హైదరాబాద్‌కు మకాం మార్చాడు. గ్రామంలో పంచాయితీ జరిగిన విషయంలో ప్రథమ నిందితుడు రుద్రారపు యాదగిరి శ్రీనివాస్‌కు తెలియ పర్చి బండారు మల్లయ్యను చంపేందుకు సాయం కోరాడు. కానీ శ్రీనివాస్.. యాదగిరిని గోడువలు వద్దని, చంపడాలు వద్దని చెప్పాడు. రెండోసారి మళ్లీ శ్రీనివాస్‌కు ఫోన్ చేసి హత్య చేసేందుకు ప్లాన్ వేశామని కూడా చెప్పాడు. రెండుసార్లు ఫోన్ చేసి చెప్పినా కూడా ఈ విషయాన్ని జిల్లా పోలీసులకు తెలుపనందుకు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్‌పై కూడా కేసు నమోదైంది.

పరశురాములకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల నివాళి

తిప్పర్తి ,జనవరి 30 : మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సుశీల భర్త పరశురాములు అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆయన మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ తిప్పర్తి మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, సిరిగిరి వెంకట్‌రెడ్డి, కార్యదర్శి వనపర్తి నాగేశ్వర్‌రావు, కందుల లక్ష్మయ్య, పెరిక యాదయ్య ఉన్నారు.

నగదు రహిత టికెటింగ్‌పై అవగాహన

మిర్యాలగూడ, జనవరి 30: మొబైల్ టికెటింగ్, నగదు రహిత టికెటింగ్‌పై గుంటూరు డివిజన్ కమర్షియల్ మేనేజర్ కమలాకర్ గురువారం మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ప్రయాణీకులు క్యూలైన్‌లో నిలబడాల్సిన అవసరం లేకుండా యూటీఎస్ మొబైల్ యాప్ ద్వారా క్షణాల్లో టికెట్ తీసుకొని రైలు ప్రయాణం చేయవచ్చని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రతి రైల్వే స్టేషన్‌లో క్యూఆర్ కోడ్ సదుపాయం ఉందని ప్రయాణీకులు నగదు రహిత చెల్లింపులు చేసి ప్రయాణం చేసే వెసులుబాటును రైల్వే శాఖ కల్పించిందన్నారు. కార్యక్రమంలో నల్లగొండ సెక్షన్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సతీశ్, మిర్యాలగూడ కమర్షియల్ సూపర్‌వైజర్ గిరి బాబు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి

నీలగిరి, జనవరి 30 : నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామంలో గురువారం తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన చామకూరి వెంకన్న(50) రోజూ లాగే గురువార ఉదయం తాళ్లు గీసేందుకు చెట్టు ఎక్కాడు. మోకు జారడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలున్నారు. భార్య ధనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రిసెర్చ్ మెథడాలజీపై సదస్సు

రామగిరి, జనవరి 30 : నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో గురువారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రిసెర్చ్ మెథడాలజీపై సదస్సు నిర్వహించారు. దీనికి ఉమెన్స్ కళాశాల అధ్యాపకుడు సాలయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిసెర్చ్ మెథడాలజీ, ప్రాజెక్టు రిపోర్ట్ రాయడంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ఉపేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీసీ కాలనీ పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 30 : అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన బీసీ కాలనీని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి గురువారం పరిశీలించారు. గతంలో పీఏపల్లి గ్రామానికి నష్టపరిహారం చెల్లించిన్పప్పటీ బీసీ కాలనీలో 70 కుటుంబాలకు పరిహారం అందించక పోవడంతో ఇటీవల కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కాలనీని పరిశీలించి నిర్వాసితుల నుంచి ఆర్డీఓ వివరాలను సేకరించారు. ఈయన వెంట తాసీల్దార్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డి

కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్‌ను విమర్శించే స్థాయి లేదు

- మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 30 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్‌రెడ్డి స్థాయికి మించి మాట్లాడటం సరికాదని మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రానికి అంతర్జాతీయంగా ఒక ప్రత్యేక స్థానం రావడానికి కారణం కేసీఆర్, కేటీఆర్ అన్న సంగతి కాంగ్రెస్ నాయకులు మర్చిపోవద్దన్నారు. అసలు కాంగ్రెస్ నాయకుల స్థాయి ఏంటో ఒక్కసారి ప్రశ్నించుకోవాలని, కౌన్సిలర్‌గా గెలువలేక పోయారన్న విషయం మర్చిపోవద్దన్నార